## గురుపౌర్ణమి గోడ పత్రిక ఆవిష్కరణ

**ఝరాసంగం, జూన్ 29, ప్రభాతవార్త:**
జులై 4వ తారీఖు నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని ఆదివారం గురుపౌర్ణమి గోడ పత్రికను ఆవిష్కరించారు. మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్యశిఖామణి 1008 అవధూతగిరి మహారాజ్ (అప్పగారు), సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌లు, సదాశివపేట పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజుతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని 4 నుంచి 10వ తేదీ వరకు గోపూజ, గణపతి పూజ, దత్తయజ్ఞం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహారాజ్‌లు పేర్కొన్నారు. ఈసందర్భంగా పులిమామిడి రాజు ఆశ్రమ పీఠాధిపతికి చిత్రపటాన్ని అందచేశారు. కార్యక్రమంలో నందిని శ్రీగిరిమాత, విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహులు, కంది మల్లేశం, రాము, పరమేశ్వర్, వైదిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## పోచమ్మగుడి నిర్మాణానికి సహకారం అందిస్తా

**-సిజిఆర్ ట్రస్ట్‌చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి**

**గుమ్మడిదల, జూన్ 29, ప్రభాతవార్త:**
జిన్నారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మతల్లి ఆలయానికి సహకారం అందించేందుకు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి హామీ ఇచ్చారు. జిన్నారం గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు గోవర్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి ఆలయ నిర్మాణానికి సహాయం అందించాల్సిందిగా వినతి చేశారు. వెంటనే స్పందించిన గోవర్ధన్‌రెడ్డి, గుడి నిర్మాణానికి తన సహాయసహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భోజిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ గౌడ్, మంద రమేష్, మాజీ వార్డు సభ్యులు లింగం, బ్రహ్మేందర్‌గౌడ్, జోగు వెంకటేష్, ఏర్పుల శ్రీనివాస్, రాఘవేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, నిఖిల్‌గౌడ్, అనిల్, ఏర్పుల వినేష్, ఏర్పుల భాస్కర్, ఏర్పుల నర్సింహులు, పోచమ్మల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూలై 21న పటాన్‌చెరులో బోనాల పండుగ



మాట్లాడుతున్న పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, జూన్ 29, ప్రభాతవార్త:**
ఆషాడమాసంలో నిర్వహించే బోనాలను పటాన్‌చెరు పట్టణం లో జులై 21వ తేదీ సోమవారం నిర్వహించేందుకు పట్టణ పురప్రముఖుల సమావేశంలో నిర్ణయించినట్లు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. బోనాలపండుగ ఏర్పాట్లపై ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని శ్రీకోదండసీతారామస్వామి దేవాలయంలో స్థానికకార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన పట్టణ పురప్రముఖుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. 21వ తేదీన నిర్వహించనున్న బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం తరపున అన్ని దేవాలయాల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య పండుగను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

### హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలి

**-రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ రూరల్, జూన్ 29, ప్రభాతవార్త:**
ఇంజనీరింగ్ చేయాలనుకుని ఎంట్రెన్స్ పరీక్షలో ఎంపికైన హుస్నాబాద్ ప్రాంత విద్యార్థులు ఈ సంవత్సరం నుండి హుస్నాబాద్‌లోనే అడ్మిషన్లు తీసుకోవాలని రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలల అడ్మిషన్లకు కౌన్సిలింగ్ ప్రారంభమైందని కావున విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ,రాష్ట్ర వ్యాప్తంగా 21 ప్రభుత్వ కళాశాలల్లో ఈ సంవత్సరం మొదటి సారిగా హుస్నాబాద్‌లో బిటెక్ , ఈసిఈ ,సిఎస్ఈ , ఐటి , ఏఐ కోర్సులలో తరగతులు జరగనున్నాయని తెలిపారు . ఈ అడ్మిషన్ల ప్రక్రియ రాష్ట్ర స్థాయి ర్యాంకులకు బట్టి కేటాయింపు జరుగుతుందన్నారు . ఈ ప్రాంతంలో మొదటి సారి అడ్మిషన్ పొందుతున్న విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామన్నారు . అడ్మిషన్ తీసుకునే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

### సిద్దిపేట మున్సిపాలిటీలో రాజ్యామేలుతున్న అవినీతి

**-అవినీతిపై సిబిఐ,విజిలెన్స్‌తో సమగ్ర విచారణ జరిపించాలి**
**-అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**-కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం డిమాండ్**

**సిద్దిపేట రూరల్, జూన్ 29, ప్రభాతవార్త:**
సిద్దిపేట మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతుందని 38వ వార్డు కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం ఆరోపించారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022లో జరిగిన తెలంగాణ సమైక్యత వజ్రోత్సవాల్లో సుమారు 7.5లక్షల అవినీతి జరిగిందన్నారు. సిద్దిపేట మున్సిపల్ అధికారులు వజ్రత్సవాలకు సంబంధించిన ఖర్చు రూ.30 లక్షలు చూపెట్టారని వాటికి సంబంధించిన బిల్లులు కలెక్టర్ కార్యాలయానికి అందించగా రూ.7.50.000,15,00000లక్షలను చెక్కులరూపంలో అందించారని తెలిపారు. మిగతా రూ. 7,50000 క్యాష్‌రూపంలో అందించారని అధికారులు స్వయంగా ఆర్‌టిఐ దరఖాస్తు ద్వారా తెలిపారని చెప్పారు. మున్సిపల్ ఎజెండాలో కేవలం రెండు చెక్కులు రూ.22,50000 లెక్కలు మాత్రమే చూపించారని క్యాష్‌రూపంలో వచ్చిన రూ.7,50,000 ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. నగదు రూపంలో వచ్చిన డబ్బులు ఏమైనాయన్నారు. సిద్దిపేట మున్సిపల్ అవినీతి రాజ్యమేలుతున్న పట్టించుకున్న నాథుడు లేడన్నారు. ఇప్పటికైనా సిద్దిపేట మున్సిపల్ అవినీతిపై సిబిఐ, విజిలెన్స్‌తో సమగ్ర విచారణ జరిపించి అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు.

### ప్రధాని మోడీ మన్ కీ బాత్‌ను వీక్షించిన బిజెపి నాయకులు



మన్ కీ బాత్‌ను వీక్షిస్తున్న వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్‌తో పాటు బిజెపి నాయకులు

**నర్సాపూర్, జూన్ 29, ప్రభాతవార్త:**
దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసారాన్ని ఆదివారం నర్సాపూర్ పట్టణంలో బిజెపి పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు వీక్షించారు. ఈ ప్రధాని మన్ కీ బాత్ ప్రసారంలో ప్రధాని మోడీ చేసిన ప్రసంగం దేశరక్షణ కోసం దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పాటుపడాలని సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్ గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, జిల్లా నాయకులు నారాయణరెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు నీలి నాగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాల్‌రాజ్ మండల సీనియర్ నాయకులు నాగేష్‌గౌడ్, సదానంద్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఫోన్‌ట్యాపింగ్‌లో కల్వకుంట్ల కుటుంబానికి శిక్ష తప్పదు

**-పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అత్తు**



విలేకరులతో మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అత్తు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
10యేళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారని..ఫోన్ ట్యాపింగ్‌లో కల్వకుంట్ల కుటుంబం జైలుకు వెళ్లడం తప్పదని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్‌పై ప్రశ్నిస్తే దాడులు చేయడం సరికాదన్నారు. కాళేశ్వరంప్రాజెక్టు నిర్మాణంపేరిట రాష్ట్రఖజానాను పూర్తిగా దోచుకు తిన్నారని ఆరోపించారు. ఫోన్‌ట్యాపింగ్‌తో వ్యక్తిగతహక్కులను కెసిఆర్ కుటుంబం కాలరాసిం దన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సిఎం రేవంత్‌రెడ్డి దశలవారీ అమలు చేస్తూ ప్రజాపాలనతో ముందుకు సాగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగుతున్న రేవంత్‌రెడ్డి సర్కారుకు అన్నివర్గాల ప్రజలు అండగా నిలవాలన్నారు. సమావేశంలో పార్టీనాయకులు మధు, అర్షద్, బబ్బు, శ్రీకాంత్, శేఖర్, గోపాల్ పాల్గొన్నారు.

## మంత్రిపై ఆరోపణలు మీకు తగదు

**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఎఎంసి మాజీ చైర్మన్ చందు**

**హుస్నాబాద్ రూరల్ , జూన్ 29, ప్రభాతవార్త:**
సౌమ్యులుగా, విద్యావంతులుగా, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్‌కు ఈప్రాంతంలో మంచిపేరు ఉండేదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఎఎంసి మాజీ చైర్మన్ బంక చందు అన్నారు. ఆదివారం కాంగ్రెస్‌పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం హుస్నాబాద్‌లో పలు కార్యక్రమా లకు హాజరైన నలుగురు మంత్రులు పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడిన మాటలకు శనివారం సమావేశం ఏర్పాటుచేసి బలహీనవర్గాలకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ను వ్యక్తి గతంగా దూషించడంతో ఆయనకున్న మంచిపేరు పూర్తిగా పోయిందన్నారు. బలహీనవర్గాలకు చెందిన మంత్రిగా హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఈప్రాంత అభివృద్ధికి మంత్రి పొన్నం ఆహర్నిశలు చేస్తున్న కృషి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నుండి పొన్నం ఈ ప్రాంత అభివృద్ధికి వందల కోట్లు తీసుకొచ్చారని, ప్రస్తుతం పనులుకూడా జరుగుతున్నాయన్నారు. హుస్నా బాద్‌లో జంక్షన్లు, సుందరీకరణ పనులు ఎల్లమ్మ చెరువు అభివృద్ధి పనులు తమకు కనిపించడం లేదా అని ప్రశ్నిం చారు. గత ముఖ్యమంత్రి మీ ఇంటికి వచ్చినా ఇన్ని అభివృద్ధి పనులు తమరు చేయలేకపోయారని విమర్శించారు. జనంలో మంచిపేరు ఉన్నా చుట్టుపక్కల ఉన్న నలుగురి మాటలు నమ్మి మీరు ఓడిపోయారని తెలుసుకోవాలన్నారు. మంత్రిపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకుని వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, సీనియర్ నాయకులు చిత్తారి రవి, బూరుగు కిష్టస్వామి, అక్కు శ్రీనివాస్, కేశవేని రమేష్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ మండలాధ్యక్షులు, ఎఎంసి మాజీ చైర్మన్ చందు

## నర్సాపూర్‌లో జాబ్‌మేళా విజయవంతం

**-జాబ్ మేళాకు విశేష స్పందన**
**-1000 ఉద్యోగాలకు**
**2000మంది నిరుద్యోగులు హాజరు**



నిరుద్యోగులతో మాట్లాడుతున్న ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్, జూన్ 29, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణ గార్డెన్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు నిరుద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. దీంతో ఈ జాబ్‌మేళా విజయవంతం అయ్యింది. ఈ జాబ్‌మేళాకు నర్సాపూర్ నియోజకవర్గం నుండే కాక ఉమ్మడి మెదక్ జిల్లా నుండి సైతం నిరుద్యోగులు తరలివచ్చారు. వెయ్యిమంది నిరు ద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈజాబ్‌మేళాకు 2000మంది నిరుద్యోగులు హాజరయ్యి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. 60 కంపెనీల ప్రతినిధులు పాల్గొనగా కాగ్నిజెంట్ టెక్ మహేంద్ర వంటి కంపెనీలతో పాటు వివిధ కంపెనీలు 500మంది నిరుద్యోగులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలు పొందిన పలువురు ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువత లేకుండా ఉంచడమే తన ధ్యేయమన్నారు. ఈ మేరకు మూడు నాలుగు రోజుల్లో మరో వెయ్యి మందికి ఉద్యోగ పత్రాలు అందిస్తామన్నారు. రాబోయే మూడున్నర ఏళ్లలో నర్సాపూర్ నియోజకవర్గంలో నిరుద్యోగులకు 20 వేల ఉద్యోగాలు కల్పించడమే తన లక్ష్యమని ఆవుల రాజిరెడ్డి వెల్లడించారు. ఈ జాబ్‌మేళాకు వచ్చిన నిరుద్యోగులకు వారి తల్లిదండ్రులకు ఉచితభోజన వసతి కల్పించడంపట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మెగా జాబ్‌మేళాలో కాంగ్రెస్ యువజన నాయకులు హరీష్‌వర్ధన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీయువకులకు అన్నివసతులు కల్పించారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ మాచునూరి రాజుయాదవ్, కాంగ్రెస్ నాయ కులు ఉదయ్‌కుమార్, మణిదీప్, గుర్రాల అశోక్, దావూద్ ఇలియాస్‌ఖాన్, స్వరూప నరేందర్‌రెడ్డి, నవీన్‌గుప్తా, వెంకటరామిరెడ్డి, జ్యోతి సురేష్‌నాయక్, కుమ్మరి నాగేష్, సుధీర్‌రెడ్డి, భీమ్, సుధీర్, హరీష్‌వర్ధన్, అజ్మత్, రిజ్వాన్, నరేష్, సాగర్, మల్లేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఆంజనేయులు గౌడ్, వినోద, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.

## విప్లవాత్మక మార్పులు మోడీతోనే సాధ్యం

**-బిజెపి పట్టణ అధ్యక్షులు శంకర్‌బాబు**

**హుస్నాబాద్ టౌన్ , జూన్ 29 , ప్రభాతవార్త**
దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం ప్రధాని మోడీతోనే సాధ్యం అవుతుందని బిజెపి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు అన్నారు. ఆదివారం ప్రధాని మోడీ ప్రతి నెల నిర్వహించే మన్‌కీబాత్ 123 వ కార్యక్రమాన్ని పట్టణంలోని కెబి కాలనీలో పార్టీ సీనియర్ నాయకులు రవి ఇంట్లో పార్టీశ్రేణులతో కలిసి వీక్షించారు. మన్‌కీ బాక్ వీక్షించిన వారిలో పార్టీ నాయకులు సమ్మయ్య, రాంప్రసాద్, లక్ష్మన్, అనంతస్వామి, వెంకటేష్, శ్రీనివాస్, రాజేందర్, రాజేష్‌తోపాటు తదితరులు ఉన్నారు.



మన్‌కీ బాత్ వీక్షిస్తున్న నాయకులు

## హరికృష్ణ కుటుంబాన్ని ఆదుకుంటాం

**-రాజనర్సింహ ఫౌండేషన్ యువ నాయకురాలు త్రిష**



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

**టేక్మాల్, జూన్ 29, ప్రభాతవార్త:**
టేక్మాల్ మండలం కాద్లూర్ గ్రామానికి చెందిన సామల హరికృష్ణకు గత మూడునెలల క్రితం సంగారెడ్డిజిల్లా సుల్తాన్పూర్ సమీపంలోని జాతీయ రహ దారిపై జరిగిన రోడ్డుప్రమాదంలో తీవ్రగాయాలపాలయ్యాడు. సంగారెడ్డిలోని హోప్‌న్యూరో ఆసుపత్రిలో గతమూడునెలలుగా చికిత్స అందించారు. కుటుంబం చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడంతో ఈవిషయాన్ని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తనయురాలు యువనాయకురాలు రాజ నర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిష రాజనరసింహ విషయం తెలవడంతో రూ.50వేల ఆర్థికసహాయంతోపాటు ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి లక్ష డెబ్బైవేల డిస్కౌంట్ ఇప్పించారు. పరిస్థితివిషమించి ఈనెల 28వ తేదీన హరికృష్ణ మృతిచెందాడు. త్రిష బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇందులో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల యువజనకాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్‌గౌడ్, నాయకులు మహేష్‌రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు మజర్, వినోద్, గోపాల్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### శాకాంబరీదేవిగా వనదుర్గమ్మ

**పాపన్నపేట, జూన్ 29, ప్రభాతవార్త:**
ఆషాఢమాసం రెండవ ఆదివారాన్ని పురస్కరించుకొని ఏడు పాయల వనదుర్గ భవానీమాత శాకాంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వివిధప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మంజీరానది, చెక్‌డ్యాం, నీటిమడుగులలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గమ్మను దర్శించుకున్నారు. మరికొందరు ఒడి బియ్యం,తలనీలాలు,బోనాలుసమర్పించి తమతమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఏడుపాయల ఇఒ చంద్రశేఖర్ తమ సిబ్బందితో తగిన ఏర్పాట్లు చేయగా పాపన్నపేట పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.



### కారు బోల్తా ఒకరు మృతి...

**పాపన్నపేట, జూన్ 29, ప్రభాతవార్త:**
కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఓ మైనర్ యువతి మృతిచెందిన సంఘటన ఏడుపాయల ఆలయసమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ కథనంప్రకారం వివరాలు.. హైద్రాబాద్‌లోని బేగంపేటకు చెందిన కొత్తూరి ప్రతిమ(17) ఇంటర్ పూర్తిచేసింది. గత కొంతకాలంగా ఫతేనగర్ ప్రాంతానికి చెందిన గొల్ల చింటూ (17)అనే మైనర్ యువకుడు ప్రతిమను ప్రేమిస్తున్నానని వేధిస్తున్నాడు. ఈవిషయంలో ఇదివరకు రెండు మూడు సార్లు ప్రతిమ కుటుంబీకులు అతన్ని మందలించారు. అయినా తీరు మారలేదు. ఈక్రమంలో శనివారం ప్రతిమ ఇంట్లోవారికి చెప్పకుండా ఇంట్లో నుండి బయటకు వెళ్లింది. చింటూతోపాటు అతని స్నేహితులు మనోహర్, శివకుమార్‌లు కలిసి శనివారంరాత్రి ఏడుపాయలకు ఇన్నోవాకారులో బయలు దేరారు. చింటూ కారు నడుపుతుండగా ప్రతిమతోపాటు మిగిలినవారు వెనక కూర్చున్నారు. రాత్రిసమయంలో ఏడుపాయలకు చేరుకున్నారు. అర్థరాత్రి 2 గంటల సమయంలో ఆకలి వేస్తుందని భోజనం చేయడానికి పోతంశెట్టిపల్లి వైపు వెళ్తుండగా బస్టాండు సమీపంలోకి రాగానే కారు అతివేగంతో డివైడర్‌ను ఢీకొట్టడంతో పల్టీలుకొట్టి బోల్తాపడింది. అటుగా వెళ్లినవారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చికిత్సనిమిత్తం క్షతగాత్రులను 108లో ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షి ంచి ప్రతిమ అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. చింటూ, మనోహర్, శివకుమార్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. ఇంట్లో తెలియకుండా తన కూతురిని తీసుకువచ్చి ఆమె మృతికి కారణమైన మైనర్ గొల్ల చింటూపై చర్యలు తీసుకోవాలని ప్రతిమ తండ్రి అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.

### మద్యం దుకాణంపై కేసు నమోదు.. రూ.25 వేల జరిమానా

**-నర్సాపూర్ ఎక్సైజ్ శాఖ సిఐ గులాం ముస్తఫా**

**నర్సాపూర్, జూన్ 29, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలో ఓ మద్యం దుకాణంలో ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్న నేపథ్యంలో జిల్లా ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు ఆ మద్యం దుకాణంపై కేసు నమోదు చేసి రూ.25వేల జరిమానా విధించినట్లు నర్సాపూర్ ఎక్సైజ్‌శాఖ సిఐ గులాం ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ నర్సాపూర్ పట్టణాన్ని చేసేందుకుగాను శనివారం జిల్లా కలెక్టర్ నర్సాపూర్ పట్టణాన్ని సందర్శించారు. ఇందులోభాగంగా జిల్లా కలెక్టర్ నర్సాపూర్ పట్టణంలోని మద్యం దుకాణాలనుసైతం ఆయన పరిశీలించి ప్లాస్టిక్‌వాడుతూ అపరిశుభ్రంగా ఉందని మండిపడ్డారని తెలిపారు. ఈమేరకు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు నర్సాపూర్‌లోని మద్యం షాపులను పరిశీలించామన్నారు. కాగా ఓ మద్యం షాప్‌లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం చిందరవందరగా ప్లాస్టిక్ వ్యర్థాలు పడి ఉండటం, అనుమతి లేకుండా తినుబండారాలను విక్రయిస్తూ అపరిశుభ్రంగా ఉన్నందున ఆ మద్యం దుకాణంపై కేసు నమోదు చేసి రూ.25వేల జరిమానా విధించినట్లు ఎక్సైసిఐ గులాం ముస్తఫా తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం షాపులలో ప్లాస్టిక్ వినియోగించడం, అనుమతులు లేకుండా సిట్టింగులు, తినుబండారాలు విక్రయంచడం వాటితోపాటు నిబంధనలు ఉల్లంఘించడం చేస్తే ఆ మద్యం దుకాణాలపై కేసులు నమోదు చేస్తామని, జరిమానాలు కూడా విధిస్తామని ఎక్సైస్ సిఐ గులాబ్ ముస్తఫా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పట్టాభూముల్లో నుంచి మొరం తరలిస్తున్న టిప్పర్లు సీజ్



మొరం తరలిస్తున్న టిప్పర్‌ను సీజ్ చేసిన తహసీల్దార్

**కొండాపూర్, జూన్ 29, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని హరిదాస్‌పూర్ గ్రామంలో శనివారం అర్ధరాత్రి పట్టా భూమి నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా మొరం అక్రమంగా తరలి స్తుందటంతో గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు తహసీల్దార్ బి.అశోక్ నాలుగు టిప్పర్లను సీజ్‌చేసి సిఐ సుమన్‌కుమార్‌కు అప్పగించినట్లు తెలిపారు.

### భూతగాదాలతో వ్యక్తి హత్య

**సిర్గాపూర్, జూన్ 29, ప్రభాతవార్త:**
భూతగాదాలతో వ్యక్తిని హత్యచేసిన సంఘటన మండలపరిధిలోని ఖాజాపూర్ లో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన రమేష్ తన మిత్రుడు జైపాల్(35)తో కలిసి వ్యవసాయం పొలం వద్దకు వెళ్లాడు. జైపాల్ సోదరుడు హనుమంతు తమ్ముడు రమేష్‌తో కలిసి భూమి విషయమై గొడవపడి గొడ్డలితో దాడి చేయగా జైపాల్ అక్కడికక్కడే మృతిచెందగా రమేష్ తీవ్రగాయాలకు గురి కావడంతో 108 వాహనంలో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

### గబ్బర్‌సింగ్ విలన్ బ్యాచ్ నటుడు మృతి

**నర్సాపూర్, జూన్ 29, ప్రభాతవార్త:**
గబ్బర్‌సింగ్ సినిమాలో విలన్‌బ్యాచ్‌లో సైడ్‌విలన్‌గా నటించిన నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు హన్మంతాపూర్ గ్రామానికి చెందిన నీరుడి వీరేష్(40) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ సంఘటన వివరాలు ఇలా వున్నాయి.. హన్మంతాపూర్ గ్రామానికి చెందిన నీరుడు వీరేష్ గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాదులోనే ఉంటూ పలు సినిమాల్లో సైడ్‌విలన్‌గా నటించి మంచి పేరు తెచ్చుకున్నాడు. సైడ్‌విలన్ నటుడు వీరేష్ గబ్బర్‌సింగ్, రెబల్, హిందీ చెన్నై ఎక్స్‌ప్రెస్, తడాఖా, అరవిందసమేత తదితర సినిమాల్లో సైడ్‌విలన్‌గా నటించారు. అంతేగాక పలు సీరియల్‌లో సైతం విలన్ పాత్రలు పోషించాడు. అయితే విధి వక్రించి రెండు సంవత్సరాల క్రితం వీరేష్‌కు పక్షవాతం వచ్చి కాలు, చేయి పడిపోయి బాధపడుతూ సొంత గ్రామమైన హన్మంతాపూర్‌నకు తిరిగి వచ్చాడు. ఈక్రమంలో ఆదివారం ఉదయం గ్రామంలో మృతిచెందాడు. సైడ్‌విలన్ నటుడు వీరేష్ మృతిచెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆదివారం సాయంత్రం వీరేష్‌కు అంత్యక్రియలు జరిగాయి.

### పేలిన విద్యుత్‌నియంత్రిక

**చిన్నశంకరంపేట, జూన్ 29, ప్రభాతవార్త:**
మండల పరిధి ధర్పల్లిలో ఆదివారం ఉదయం విద్యుత్ నియంత్రిక పేలిపోవడంతో గ్రామస్థులు ఉలిక్కిపడ్డారు. గ్రామానికి సరఫరా అయ్యే విద్యుత్ నియంత్రికకు మంటలు వ్యాపించడంతో అప్రమత్తమైన గ్రామస్థులు విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే స్పందించడంతో ప్రమాదం తప్పింది. గ్రామానికి కొన్ని గంటల తరువాత విద్యుత్‌ను పునరుద్ధరించారు. ఇళ్ల మధ్యలో విద్యుత్ నియంత్రిక ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని, నియంత్రికను వేరే ప్రాంతానికి తరలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల ట్యాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వేముల ఎన్నిక




వేముల చంద్రశేఖర్‌ను అభినందిస్తున్న ప్రతినిధులు

**సైఫాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ట్యాక్స్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ సిఎ వేముల చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ మేరకు ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ప్రస్తుత అధ్యక్షుడు సిఎ హితేశ్‌జైన్ అధ్యక్షతన వార్షిక సాధారణ సభ జరిగింది. ఈ సభలో 2025-26 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షుడు సిఎ చంద్రవేఖర్ వేములతోపాటు ఉపాధ్యక్షుడిగా సిఎ పి.వి.నారాయణరావు, కార్యదర్శిగా సిఎ అశీష్‌జోషి, సంయుక్త కార్యదర్శిగా ఐపిటి అజయ్‌కుమార్ భవలే, కోశాధికారిగా ట్యాక్స్ అడ్వకేట్ నేమాని సోమేశ్వర్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎపి, తెలంగాణ రాష్ట్రాలలో ట్యాక్స్ బార్ అసోసియేషన్‌ను బలోపేతం చేస్తామని, కొత్త సభ్యులను చేర్పించడం, సదస్సులు, వర్కషాష్‌లు ఏర్పాటు చేసి తద్వారా విద్యా వేదికలను అందించడం, రెగ్యులేటరీ అధికారుల మధ్య వారధిగా వ్యవహరించడం, ప్రభుత్వ వేదికలపై ప్రోఐయాక్టిక్ పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. పూర్వ అధ్యక్షుడు సిఎం రాందేవ్ భుటాడా, సిఎ పూర్ణచంద్రరావు, ఐటిపి మధుసూధన్ బోజ్జా. సిఎ వెంకటరామ్, తెలంగాణ ప్రాక్టిషనర్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహారావు తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## ఆలయ నిర్మాణం పుస్తకం ఎంతో ఉపయోగకరం



ఆలయ నిర్మాణం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వేం నరేందర్‌రెడ్డి

**సైఫాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** శిల్పాగమ శాస్త్రాలను అనుసరించి ఆలయ నిర్మాణ పద్ధతులను, డిజైన్లతోసహా రచించిన 'ఆలయ నిర్మాణం' అనే పుస్తకాన్ని ఆదివారం నాడిక్కడ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ పుస్తకం దేవదాయ శాఖ, టిటిడి దేవస్థానములు, తెలుగు రాష్ట్రాల్లోని ఆలయ నిర్మాణ శిల్పులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా భూపరిక్ష నుంచి ప్రతిష్ట వరకు గల వివిధ నిర్మాణ దశలు, ఉప పితం నుంచి కలశం వరకు, గర్భాలయం నుంచి గోపురం వరకు వివరాలతోపాటు చిత్రాలను కూడా ఈ పుస్తకంలో పొందుపరిచిన రచయిత డా.పి.సుబ్రమణి, సంపాదకులు డా.ఈమని శివనాగిరెడ్డి, ఈ పుస్తకం ముద్రణకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తెలంగాణ ఉపాధ్యక్షుడు మొగళ్ల రాజీరెడ్డి తదితరులను వేం నరేందర్‌రరెడ్డి అభినందించారు. ఆగమ, శిల్పా శాస్త్రాల్లోని విషయాలతోపాటు ఆలయ వివిధ భాగాలను ప్రమాణ సహితంగా వేసిన చిత్రాలు తెలుగు శిల్పులకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ పుస్తకాన్ని ముద్రించడం జరిగిందని రాజీరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, శిల్లి బి.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ మానసిక అంకగణితంలో ప్రతిభచాటిన చిన్నారులు




పోటీలు నిర్వహిస్తున్న సంస్థ నిర్వాహకులు శేఖర్, భరత్, ఉమాస్వామినాథన్ తదితరులు

**నాంపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :** భారతదేశంలోని ప్రముఖ పిల్లల నైపుణ్య అభివృద్ధి సంస్థ సిప్ అకాడమీ, తెలంగాణ ప్రాంతీయ డైరెక్టర్ సి.బి.శేఖర్ నిర్వహణలో వార్షిక అబాకస్, మానసిక అంకగణిత ప్రాడిజీ పోటీ 2025లో రికార్డు స్థాయిలో 3,100 మంది పిల్లలు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. మావన కాలిక్యులేటర్లు అని పిలువబడే పిల్లలు కేవలం 11 నిముషాల్లో 200 కుపైగా అంకగణిత సమస్యలను పరిష్కరించడంలో పోటీపడి అబాకస్ ఆధారిత మానసిక గణిత నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ పోటీని సిప్ అకాడమీ డైరెక్టర్ సి.బి.శేఖర్ ప్రారంభిస్తూ అబాకస్ గణితానికి అతీతమైనదని, ఇది అవసరమైన జీవిత నైపుణ్యాలను, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, పోటీ స్ఫూర్తిని పెంచి విద్యార్థుల్లో విద్యానైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసానికి పునాది వేస్తాయని స్పష్టం చేశారు. ఈ పోటీలో ప్రాంతీయ విజేతలు నవంబరు 25లో చెన్నైలో జరగనున్న అంతర్జాతీయ ప్రాడిజీ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. సిప్ అబాకస్ శిక్షణలో అధునాతనదశ ప్రతిష్టాత్మక గ్రాండ్‌మాస్టర్ స్థాయిని పూర్తిచేసిన 300 మంది విద్యార్థులకు స్నాతకోత్సవం నిర్వహించి శుభాభినందనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్రాధ్యక్షుడు భరత్, ఉమా స్వామినాథన్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## అడిక్‌మెట్ డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం : ఎమ్మెల్యే ముఠాగోపాల్



ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న అపార్ట్‌మెంట్ వాసులు

**చిక్కడపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:** ప్రజలెదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్‌లోని సాయి మోహన్ ఎంక్లేవ్ అపార్ట్మెంట్స్ వాసుల అభ్యర్థన మేరకు వారి ఎదుర్కొంటున్న సమస్యలపై బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ సూచనల మేరకు ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై సమస్యలను విన్నారు. డ్రైనేజ్, మంచినీరు, విద్యుత్తు సమస్యలను ప్రస్తావించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ యువతనేత ముఠాజైసింహా, బిఆర్ఎస్ నేతలు కొండపల్లి మాధవ్, ఖదీర్, మీడియా ఇంచార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, యునిస్, అపార్ట్మెంట్ వాసులు మారుతీరావు ,సుప్రియ, పవన్, యోగేష్, సత్యనారాయణ ,అనురాధ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు సంఘటితశక్తిగా ఎదగాలి : కల్వ సుజాత

**జీడిమెట్ల, జూన్ 29 ప్రభాతవార్త**



ప్రమాణస్వీకారంలో ప్రసంగిస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కల్వ సుజాత గుప్తా

ఆర్యవైశ్యులు సంఘటితశక్తిగా ఎదిగి సమాజ దశ, దిశను నిర్దేశించాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కల్వ సుజాత పిలుపునిచ్చారు. ఆర్యవైశ్యమహాసభ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులుగా వాస శ్రీనివాస్‌గుప్తా నాయకత్వంలోగాజులరామారంలో ప్రమాణస్వీకార మహోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వాస శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ శ్రీ వాసవి దేవాలయాల నిర్మాణాలలో ప్రతి ఒక్క సంఘ ప్రతినిధి తమవంతు నిర్మాణాత్మక బాధ్యతలను చేపట్టాలని సూచించారు. మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి సంఘ తోడ్పాటును ,అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి ఉపాధి, ఉద్యోగ పథకాలను ఆర్యవైశ్యులు ముందుండి సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం నుండి మంజూరీఅయ్యే ప్రతి పథకం అర్హతను పట్టి ఆర్యవైశ్యులతోని ప్రతిపేద వాడు సద్వినియోగం చేసుకునేందుకు తాను శాయశక్తులా సహాయ, సహకారాలను అందిస్తానని హామీఇచ్చారు. మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బెల్దె రమేశ్‌గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యులను సంఘటితంచేసి కులంలోని నిరుపేదల సంక్షేమానికి ఒకరికి ఒకరు తోడ్పడాలన్నారు. మేడ్చెల్ మల్కాజ్‌గిరిజిల్లా మాజీ అధ్యక్షులు పార్శిప్రకాశ్‌గుప్తా మాట్లాడుతూ సంఘ అభ్యున్నతికి ఒక్కతాటిపైకి రావాలన్నారు. కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులుగా నియమిలైన వాస శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ మండల ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా షాపూర్‌నగర్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు స్థాయి నుండి మండలస్థాయి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్నిబస్తీ సంఘాలను బలోపేతం చేయటమే లక్ష్యమన్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా దారం ఇంద్రసేనగుప్తా, కోశాధికారిగా సోమిశెట్టి పవన్ కుమార్ గుప్తా లను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్, కార్పొరేటర్లు రావుల శేషగిరిరావు, కొలుకుల జగన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు చందా నాగభూషణం నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. సమావేశంలో చింతల్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు జూలూరు విజయ్ గుప్తా, మహాంకాల ప్రభురాజ్‌గుప్తా, ఇల్లెందుల కృష్ణకుమార్‌గుప్తా, జగద్గిరిగుట్ట సంఘ ప్రధానకార్యదర్శి, ప్రస్తుత కమిటీ క్రియాశీలక అధ్యక్షులు తెరాల శ్రీనివాస్‌గుప్తా, దొంతుల అన్నయ్యగుప్తా, సుభాష్‌నగర్ సంఘ అధ్యక్షులు జయప్రకాశ్ గుప్తా, వాస అశోక్‌గుప్తా, రేణుకింది సంతోశ్‌గుప్తా, సుచిత్ర సంఘ అధ్యక్షులు తోట బిక్షపతిగుప్తా, ప్రధానకార్యదర్శి గోలి బద్రినానారాయణగుప్తా, కొమిరిశెట్టి నంబూద్రిగుప్తా, ఆకుల ప్రభాకర్‌గుప్తా, ఆకుల ప్రసాద్‌గుప్తా, లక్ష్మన్‌గుప్తా పాల్గొన్నారు.

# ముగిసిన జిహెచ్‌ఎంసి స్పోర్ట్స్ మీట్

**హైదరాబాద్, జూన్ 29 ప్రభాతవార్త**



జీహెచ్‌ఎంసీ స్పోర్ట్స్ మీట్-2025లో భాగంగా ఆదివారం నాగోల్ బండ్లగూడలోని జీహెచ్‌ఎంసీ స్టేడియంలో కార్పొరేటర్లు-మీడియా కేటగిరీలో జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో జీహెచ్‌ఎంసీ మీడియా జట్టు 38 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మీడియా జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. బరిలోకి దిగిన మీడియా జట్టు బ్యాట్ మెన్స్ 14 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 121 పరుగులు భారీ లక్ష్యాన్ని కార్పొరేటర్ల టీమ్ ముందు ఉంచింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కార్పొరేటర్ల టీమ్ 14 ఓవర్లలో 8 వికెట్లు కొల్పోయి 84 పరుగులు చేసింది. మీడియా టీమ్ నుంచి ఓపెనర్ గా వచ్చిన సదానంద్ గౌడ్, ఫస్ట్ డౌన్ లో వచ్చిన శ్రవణ్ లతో పాటు ఆ తరువాత వచ్చిన రత్నకుమార్, రాజేందర్ గౌడ్ లు రాణించి జట్టుకి భారీ స్కోర్ అందించారు. ఇక కార్పొరేటర్ల టీమ్ లో లచ్చిరెడ్డి, దర్శన్, శ్రవణ్, విజయ్ కుమార్ లు జట్టుకి భారీ స్కోర్ అందించినప్పటికీ మీడియా టీమ్ బౌలర్ల దాటిని తట్టుకోలేకపోయారు. మీడియా టీమ్ ప్లేయర్ లు ఫీల్డింగ్ లోనూ అదరగొట్టారు. కెప్టెన్ శ్రవణ్ తో పాటు రత్నాకర్, గణేష్, బాపురావు, మల్లం వెంకటేష్, బస్వరాజ్, నిరంజన్, మహేష్ లు అద్భుతమైన ఫీల్డింగ్ చేశారు. ఇక బౌలింగ్ లో సదానంద్, మంచె మహేష్, శ్రవణ్, రత్నకుమార్, రాజేందర్ గౌడ్ ల పాటు మల్లం వెంకటేష్ లు అద్భుతమైన బౌలింగ్ తో టీమ్ ని గెలిపించారు. దీంతో విన్నర్ గా మీడియా టీమ్ నిలవగా, రన్నర్ గా కార్పొరేటర్ల టీమ్ నిలిచింది. మీడియా టీమ్ గెలుపొందిన సందర్భంగా కార్పొరేటర్లు దర్పల్లి రాజశేకర్ రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, శ్రవణ్, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డిలతో పాటు కార్పొరేటర్లు అందరూ శుభాకాంక్షలు తెలిపారు.

# నేర్పు ఓర్పు ఉన్న విమర్శకుడు జల్దీ విద్యాధర రావు



జల్ది విద్యాధరరావు రచించిన 'విహంగ వీక్షణం' సమీక్షా సంపుటి విమర్శనా గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్

**చిక్కడపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:** నేర్పు ఓర్పు ఉన్న విమర్శకుడు జల్దీ విద్యాధర రావు అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో విమల సాహితీ సమితి అధినేత ప్రముఖ సాహితీవేత్త జల్దీ విద్యాధరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జల్ది విద్యాధరరావు రచించిన 'విహంగ వీక్షణం' సమీక్షా సంపుటి విమర్శనా గ్రంథం ఆవిష్కరణ సభ జరిగింది. ఇదే సభలో ప్రముఖ రచయిత శివపురపు అనురాధ రాసిన అనుదీపాలు కవితా సంపుటి ఆవిష్కరణ సభ ప్రముఖ కవి డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ అనుదీపాలు కవితా సంపుటినీ ఆవిష్కరించి ప్రసంగించారు. ఇదే సభలో జల్ది విద్యాధర రావు రచించిన విహంగ వీక్షణం వంటి విమర్శనా గ్రంథం గొప్ప ప్రక్రియ అని అన్నారు. జల్ది విద్యాధరరావు రచించిన ప్రతి గ్రంథం చక్కని విశ్లేషణలతో సమీక్షలతో రచించడం అభినందనీయమని అన్నారు. చక్కని పదజాలంతో భావ సౌందర్యంతో, విస్తృత ఆలోచనా పాటవంతో రచనలు చేయడం విశేషమని అన్నారు. విహంగవీక్షణం గ్రంథాన్ని ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు అంకితమిచ్చారు. కార్యక్రమంలో ప్రసిద్ధ కవయిత్రి డాక్టర్ పి.విజయలక్ష్మి పండిట్, ప్రముఖకవి మువ్వా శ్రీనివాసరావు, కవయిత్రులు డాక్టర్ రాధాకుసుమ, డాక్టర్ మామిడాల శైలజ, కళ్యాణి తిరుమెళ్ల, శైలజామిత్ర, వర్షకొండూరు, ప్రముఖ కవి పెద్దూరి వెంకటదాసు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రాధా కుసుమ నిర్వహణలో కవిసమ్మేళనం జరగగా, ప్రముఖ కవయిత్రి డాక్టర్ యూస్సీ ముదుంబై పాల్గొన్నారు.

# నేటి నుంచి జూనియర్ డాక్టర్‌ల సమ్మె

**సికింద్రాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:**



సమ్మె నోటీసులు ప్రకటిస్తున్న జూనియర్ డాక్టర్‌లు

జూనియర్ డాక్టర్లు (జూడాలు) సమ్మెకు సిద్ధమవుతున్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 30 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు జూడాల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అజయ్ తెలిపారు. సమ్మెను విజయవంతం చేసేందుకు జూ డాలందరూ ముందుకు రావాలని ఆయన పిలుపుని చ్చారు. సికింద్రాబాద్ గాంధీ దవాఖాన ఆవరణలో సన్నాహాక సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి. ఉన్నతాధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందించినా ఫలితం లేదని వివరించారు. ప్రతినెల 10 లోగా స్టైపెండ్, గ్రీన్ చానెల్ ఏర్పాటు, ఫీజు రీయింబర్స్ మెంట్, మౌలిక వసతుల కల్పన తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె నోటీసులు అందించామన్నారు. రాష్ట్రంలోని 34 మెడికల్ కాలేజీల్లో విధులు నిర్వహిస్తున్న అండర్, పోస్టు గ్రాడ్యుయేట్స్, హౌస్ సర్జన్లు, సీనియర్ రెసిడెంట్స్ అందరూ సమ్మెలో పాల్గొని కోరారు. ఇదిలా ఉండగా తెలంగాణ వ్యాప్తంగా జూలై 1 నుంచి సమ్మెకు సిద్ధమైనట్లు (టీఎస్ఆర్‌డీఏ) సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ ప్రకటించారు. ఈ మేరకు తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీఎస్ఆర్‌డీఏ) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఎమర్జెన్సీ సేవలు మినహా మిగతా అన్ని రకాల సేవలు నుంచి వైదొలుగుతామని సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు హెచ్చరికలు జారీ చేశారు. తమ డిమాండ్స్ నెరవేరిన తర్వాతనే సమ్మెను విరమిస్తామని తెలిపారు. పెండింగ్ స్టైఫండ్ అంశాలతో పాటు వాటి పెంపుదల అంశాల పైన ఎన్నిసార్లు వినతి పత్రం ఇచ్చినా స్పందన లేదని సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ ఆగ్రహంగా ఉన్నారు.

## పుస్తక విజ్ఞానానికి ఏవీ సాటిరావు

**- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్**



వెన్నెలగింజలు కవితాసంపుటిని ఆవిష్కరిస్తున్న జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్, కె.వి.రమణాచారి, ఓలేటి,

**రవీంద్రభారతి, జూన్ 29 ప్రభాతవార్త :** ఆధునిక యాంత్రికయుగంలో సాంకేతికత వెల్లివిరుస్తూ సెల్‌ఫోన్లు, సామాజిక, ఎలక్ట్రానిక్ మాధ్యమాలు విశృంఖలమై ప్రపంచ సమాచారమంతా చేతిలోకి ఇమిడినా పుస్తక విజ్ఞానానికి అవి ఏమాత్రం సాటిరావని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ స్పష్టం చేశారు. కిన్నెర ఆర్ట్ థియేటర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ విశిష్ట అతిథులు డా. ఓలేటి పార్వతీశం, డి.చంద్రశేఖర్‌రెడ్డి, డా. బి.సుందరరావు, చిటిప్రోలు వెంకటరత్నం, సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి ప్రముఖ రచయిత చిటిప్రోలు సుబ్బారావు రచించిన వెన్నెలగింజలు కవితా సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. మానవ సమాజాన్ని చైతన్యపరిచి సన్మార్గంలో నడిపించగలిగే శక్తి పుస్తకాలకే ఉంటుందన్నారు. వెన్నెలగింజలు కవితా సంపుటిలో చిన్న కథనాలు, కవితలు, పద్యాలు నిత్యజీవితాన్ని ఎంతగానో ప్రభావితం చేసేవిగా ఉన్నాయని రచయితను కొనియాడారు. సభకుముందు నృత్యకిన్నెర సమర్పణలో కేంద్రసంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత డా. మద్దాళి ఉషాగాయత్రి నృత్యదర్శకత్వంలో రూపొందిన అమృతోత్సవ భారతి కూచిపూడి నృత్యరూపకం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది.

# శివసాయినగర్‌లో కన్నుల పండువగా సాగిన బోనాల జాతర



బండ్లగూడ కార్పోరేషన్ ఒకటో డివిజన్‌లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డి తదితరులు.

**నార్సింగి, జూన్ 29 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ఒకటో డివిజన్ శివసాయి నగర్ ఫేజ్-1 లో ఆదివారం బోనాల వేడుకలను కన్నుల పండుగా జరుపుకున్నారు. మహిళలు బోనం కుండకు పసుపు, కుంకుమ, వేపాకులు పెట్టి అందంగా తయారు చేసి, తలపై పెట్టుకొని అమ్మవారికి ముడుపులు చెల్లించేందుకు బయలు దేరారు. శివసత్తుల నృత్యాలు, పోతురాజుల ఆహాకారాలు, అమ్మారావె గుమ్మాడి... మాయమ్మా రావె గుమ్మాడీ... అంటూ భక్తులు పాడిన పాటలతో శివసాయినగర్ మారుమ్రోగిపోయింది. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు తలంటు స్నానాలు చేసి, కొత్త బట్టలు ధరించి అమ్మవారికి ముడుపులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలలో మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభంలో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకుంటాయని, ఈ సందర్భంగా వ్యాధులను కలిగించే వైరస్‌లు, బ్యాక్టీరియాలు పెద్ద సంఖ్యలో పుట్టి ప్రజలను పీడించడం వలన పూర్వం మన పెద్దలు బోనాల వేడుకలను జరుపుకొని వ్యాధులు సోకకుండా జాగ్రత్త పడ్డారన్నారు. బోనాలలో వాడే మట్టికుండ, పసుపు, కుంకుమ, వేపాకులు, నువ్వుల నూనె వీటన్నింటిలో వైరస్‌లను నాశనం చేసే శక్తి ఉందని, అందు వల్లనే బోనాలు సమర్పించిన ప్రజలు వ్యాధుల పాలు కాకుండా రక్షింపబడ్డారన్నారు. ఈ ఆచారం తరతరాల నుంచి కొనసాగుతూ వస్తుందన్నారు. కొలిచిన వారికి కొంగు బంగారంగా ఉంటూ వారి కోర్కెలు తీరుస్తుండడం వలన ఏటాటా అమ్మవారికి బోనాలు సమర్పించే భక్తులు పెరుగుతూనే ఉన్నారన్నారు. ఆశాడమాసం మొత్తం ప్రజలం తాభక్తిసంద్రంలో మునిగి తేలడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యలపై జలమండలి మేనేజర్‌తో సమీక్ష

**నాచారం, జూన్ 29 ప్రభాతవార్త :** డివిజన్ సమస్యలపై కార్పొరేటర్ సమీక్ష నాచారం డివిజన్లోని భూగర్భ డ్రైనేజీలు మరియు మంచినీటి సమస్యలపై జలమండలి మేనేజర్ సిరాజ్ తో సమీక్షాసమావేశాన్ని ఆదివారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ నిర్వహించారు. డివిజన్లో కొత్తగా మంజూరైన భూగర్భ డ్రైనేజీ పనులను తొందరగా ప్రారంభమయ్యేలా చూడాలని కోరారు. అదేవిదంగా ఇంకా మంజూరు కానీ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, ఖాదర్, జలమండలి సూపర్వైజర్లు శివ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్‌నగర్‌లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్,కార్పొరేటర్ పన్నా

**నాచారం, జూన్ 29 ప్రభాతవార్త :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ కాలనీలో 30.50 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ సుభాష్ నగర్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే గా ఎన్నికై సందర్భంగా 100 కొబ్బరి కాయలు కొట్టి తన మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సాయిలు, గంగాధర్, తిరుమలయ్య, బలనర్సింహ, పోచయ్య, కృష్ణ, శంకర్, మల్లేష్, ప్రభు, నరేష్, భాను, లలిత, భాగ్య, మీరభాయ్, లక్ష్మీ, స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, ఉస్మాన్, అల్లాడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా జైస్వాల్ సమాజ్ రాణించాలి

**-మంత్రి పొన్నం ప్రభాకర్**




జైస్వాల్ సమాజ్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**గోషామహల్, జూన్ 29ప్రభాతవార్త:** సమాజంలో మరింత జైస్వాల్ గుర్తింపు పొందాలంటే విద్య, వైద్య,రాజకీయ రంగాలల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు.నగరంలో జరిగిన 8వ జాతీయ జైస్వాల్ మహాసభ నిర్వహించారు.మహాసభకు విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మారుతున్న కాలానికిఅనుగుణంగా అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు.కాని జైస్వాల్ సమాజ్ కులస్థులు సామాజిక రంగాల్లో ముందుకు రావాలంటే విద్యతోపాటు ముఖ్యంగా రాజకీయ రంగాలల్లో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభసభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్,యుపి శాసన సభ్యులు రమేష్‌జైస్వాల్,కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్, మత్స్య శాఖ చైర్మన్ మెట్టుసాయికుమార్,జాతీయ జైస్వాల్ క్లబ్ అధ్యక్షులు మనోజ్‌జైస్వాల్,మహిళా జైస్వాల్ ప్రతినిధులు సోనియా జైస్వాల్,విజేంద్రజైస్వాల్,నిహాశుక్లా వందలాదిమంది జైస్వాల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కెపిహెచ్‌లో అనుమానస్థితిలో యువకుడి మృతి...

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 29, ప్రభాతవార్త**

కెపిహెచ్బి కాలనీలో ఓ లాడ్జిలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొల్లూరుకు చెందిన సాయి కిరణ్ (32) పని నిమిత్తం నగరంలోని కెపిహెచ్బి కాలనీకి వచ్చి హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఓ ప్రైవేట్ లాడ్జిలో రూమ్ తీసుకున్నారు. శనివారం రాత్రి బెడ్‌పై విగతజీవిగా సాయికిరణ్ పడి ఉండడంతో సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన కారు

**.. మృతి చెందిన ద్విచక్రవాహనదారుడు**

**దుండిగల్, జూన్ 29 ప్రభాతవార్త**

ఓ ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో ఏ.భరత్ (39) గండి మైసమ్మ నుండి దుండిగల్‌కు తన బైక్ టిజీ 08 ఆర్ 4829 పై బయలుదేరాడు. రోటరీ 1 వంతెన దాటుతున్న భరత్ బైక్‌ను గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో భరత్ తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



లక్ష్మీగూడలో అడికే రాజు నివాసంలో మాన్‌కి బాత్ ప్రోగ్రామ్‌ని బీజేపీ డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో వీక్షిస్తున్న బిజెపి నేతలు ఎస్‌సి మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి, అడికే మహేందర్,బాల శ్రీనివాస్ యాదవ్, జోగు విజయ్ , జున్ను పవన, శివ శంకర్ ,అరుణ్ కుమార్, ప్రేమ్ కుమార్, అభిలాష్, వేణులు

## శృతిలయలు ఫణి ఓరుగంటి రికార్డ్



పురస్కారాన్ని ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:**

రాగాల పల్లకిలో శృతిలయలు సంస్థ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు ఫణి ఓరుగంటి నిర్వహణలో పన్నెండు గంటల పాటు నిర్విరామ రికార్డ్ ఈవెంట్ ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. సమృద్ధి ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత , తెలంగాణా రాష్ట్ర జాతీయ మానవ హక్కుల కమీషన్ వైస్ ఛైర్మన్ (లీగల్ పానెల్) ఫణి ఓరుగంటి 35 మంది సినీ నేపథ్య గాయకులు పాడిన 121 సినీ గీతాలు 12 మంది సహ గాయనీమణులతో కలిసి నిర్విరామంగా 12 గంటల పాటు అలపించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగశ్రీ పాల్గొని రికార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఫణ మొదటి పాట ఎంత ఉచ్ఛాహంగా మొదలుపెట్టారో 121 వ పాట కూడా అదేస్థాయిలో పాడారని తెలిపారు. ఫణి దృఢ సంకల్పం చాలా గొప్పదని కొనియాడారు. ఎన్నో రికార్డ్ ఈవెంట్స్ హాజరవుతున్నామని కొన్నింటిలో మాత్రమే సంతృప్తి పొందుతామని పేర్కొన్నారు . శ్రోతలను కట్టి పడేసే అద్భుతమైన ప్రదర్శన కనపర్చిన ఫణి ఇంకా వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సహ గాయినీలు అందరూ ప్రతిభ కనబర్చారని కీర్తించారు. కార్యక్రమానికి ఆర్డినేటర్, వ్యాఖ్యాతగా, ప్రముఖ గాయని యోగిత అక్కిరాజు సహకరించారని తెలిపారు.

## నేటి కాలానికి అవసరమైనది జాబేర్ కవిత్వం



ఆవిష్కరిస్తున్న ప్రముఖ కవి, విమర్శకులు

**చిక్కడపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:**

ఇదీ గల్ఫ్ బతుకుల అవస్థ. పాషా రాసిన ప్రేమ కవిత్వం, ప్రకృతి కవిత్వం, యుద్ధం మీద రాసిన కవిత్వం, మానవ సంబంధాల కవిత్వం, విప్లవోద్యమాల మీద రాసిన కవిత్వం, సమకాలీన ఘటనల మీద రాసిన కవిత్వం ఇది అని ప్రముఖ కవి, విమర్శకులు జి.లక్ష్మీనరసయ్య అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఆనందాచారి అధ్యక్షతన జరిగిన యువకవి జాబేర్ పాషా కవితా సంపుటి "అగరు ధూపం కాదు పొగ " ను లక్ష్మీ నరసయ్య ఆవిష్కరించారు. ఆనందాచారి మాట్లాడుతూ దేశం కాని దేశంలో ఉంటూ కూడా కవిత్వాన్ని రాయడం, అందునా తనదైన బతుకు పరిమాళాన్నీ , పరిభాషనీ తీసుకురావడం గొప్ప విషయమన్నారు. కవిసంగమం నుంచి ఇలాంటి మంచి పుస్తకాన్ని ప్రచురించడం ఆనందాన్ని కలిగిస్తుందని కవి యాకూబ్ అన్నారు. హిందూ ముస్లిముల ఆలాయ్ బలాయ్ కవిత్వం, వలస జీవులు వేదన ఇందులో ఉందని తెలిపారు. ప్రముఖ కవయిత్రి నాంపల్లి సుజాత మాట్లాడుతూ నా విద్యార్థి నేడు ఒక మంచి కవిగా గుర్తింపు తెచ్చుకోవడం గురువుగా నాకు గర్వంగా ఉందని చెప్పారు. ఈ సభలో యువ కవులు నాగిళ్ల రమేష్, తగుళ్ల గోపాల్, అనంతోజు మోహన్ కృష్ణ, కవి జాబేర్ పాషా, అతని కుటుంబ సభ్యులు, కవులు, రచయితలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




**చార్మినార్, జూన్29,ప్రభాతవార్త**

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కె. దామోదర్ గుప్తా అన్నారు. పాతబస్తీ దూద్‌బౌలిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో ఆయన పాల్గొన్నారు. వైద్యులు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో హైద్రాబాద్ జిల్లా ఆర్య వైశ్య మహా సభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్తా.డి. దూద్ బౌలి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు డి. ఆనంద్ గుప్తా,ప్రతినిధులు శివ కుమార్ గుప్త. వెంకట గోపాల్ కృష్ణ గుప్త,సంతోష్ కుమార్ గుప్త తో పాటు దూద్ బౌలి ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు,సభ్యులు పాల్గొన్నారు.

# నీటి అద్దం పుస్తకం ఆవిష్కరణ



యరుకల యాదయ్య రచించిన నీటి అద్దం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నందిని సిద్ధారెడ్డి

**రామచంద్రాపురం, జూన్ 29, ప్రభాతవార్త:**
యరుకలయాదయ్య రచించిన నాలుగవ కవితి సంపుటి నీటి అద్దం పుస్తకాన్ని ఆదివారం రామచంద్రాపురం పట్టణంలోని మల్లికార్జున నగర్ సంక్షేమ భవనంతో కవి నందిని సిద్ధారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ కవులందరిని ఒకే స్థాయిలో గౌరవించే వ్యక్తి యాదయ్య అని కొనియాడారు. కవిత్వం ద్వార లోకానికి ప్రేమను అందించే వారే కవులన్నారు. యాదయ్య మంచి తనాన్ని సిద్ధారెడ్డి చమత్కారాలతో వివరించారు. కార్యక్రమంలో కార్పోరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్, జంట నగరాల అధ్యక్షులు కందుకూరి శ్రీరాములు, తెరసం రాష్ట్ర అధ్యక్షులు నాలేశ్వరం శంకరం, బెల్లంకొండ సంపత్‌కుమార్, పొట్టబత్తుల యాదగిరి, ఆపలకుర్ల లింగస్వామి, వంగరి సతీష్ కుమార్, పాలపాటి రాఘురామిరెడ్డి,మన్నె విఠల్, ఉషారాణి, కందాళ్తై రాఘవాచార, కవులు, కార్మికులు,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్రలో కార్పొరేటర్



శ్రీజగన్నాథ రథయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ సింధూ

**రామచంద్రాపురం, జూన్ 29, ప్రభాతవార్త:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం భరతీ నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీ కాలనీలో ఆదివారం శ్రీ జగన్నాథ రద యాత్ర మహోత్సవం భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. రథయాత్ర కార్యక్రమానికి భారతీ నగర్ డివిజన్ కార్పోరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, కాలనీ వాసులు బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విహెచ్‌పి కమిటీలతో హిందూసంఘాల బలోపేతం



విహెచ్‌పి సమావేశం దృశ్యం

**పాపన్నపేట, జూన్ 29, ప్రభాతవార్త:**
ప్రతి గ్రామంలో విహెచ్పి, బజరంగ్దళ్, హిందూ వాహిని, దుర్గవాహిని, మాతృ శక్తి సంఘం ఏర్పాటు చేయాలని మెదక్ జిల్లా వి.హెచ్.పి. ఉపాధ్యక్షులు ఏనుగుల ప్రతాప్ సూచించారు . ఆదివారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కుర్తివాడ హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో వి.ఎచ్.పి. కమిటీ ఏర్పాటు చేయాలిలని, జిల్లాలో ప్రతి ప్రఖండాలు పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మ్యాదరి మాధవ్, శివ, అనిల్, శివకుమార్, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాన్యూస్‌పై దాడిని ఖండిస్తూ పటాన్‌చెరు జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన




పటాన్‌చెరు సిఐకి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం


**పటాన్‌చెరు, జూన్ 29, ప్రభాతవార్త:**
మహాన్యూస్‌పై దాడిని ఖండిస్తూ సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. శనివారం మహ న్యూస్ ఆఫీస్ పై జరిగిన దాడిని జర్నలిస్టులు ముక్తకంఠంగా ఖండించారు. మహాన్యూస్‌పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో పటాన్ చెరు సీఐకి నియోజకవర్గం లిస్టులో వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ... ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను, బావ ప్రకటన హక్కును హరించివేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. సంఘటనకు బాధ్యు లైనటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు. యూనియన్లకు కతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గం లోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మెటల్‌కుంటలో ఉచిత వైద్య శిబిరం

**న్యాల్‌కల్, జూన్ 29, ప్రభాతవార్త:**
గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్, మెటల్‌కుంట మాజీ సర్పంచ్ గుండంగారి తిరుపతిరెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మెటల్‌కుంటలో హైద్రాబాద్‌కు చెందిన మెడి బ్రిడ్జి సామాజికసంస్థ జహీరాబాద్‌లోని డెక్కన్ డెవలప్‌మెంట్, ప్రగతి నర్సింగ్‌హోం సహకారంతో ఉచితవైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి 250 మంది ప్రజలు చేరుకోగా ప్రగతి నర్సింగ్ ఆసుపత్రి డాక్టరన శివబాబు, డాక్టర్ విజయలక్ష్మి తమసిబ్బందితో శిబిరానికి చేరుకున్న రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను సరఫరా చేశారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల మాజీ సర్పంచ్‌లు గుండంగారి తిరుపతిరెడ్డి, పీటర్ రాజులు సంతోషం వ్యక్తం చేస్తూ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి.మాణిక్‌రెడ్డి, నరేందర్, కనకంగారి శేఖర్, మెడ్ బ్రిడ్జి ఎన్‌జిఒ బాధ్యులు విక్రమ్ ఆదిత్యరెడ్డి, విజేతాదేవి, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్టమైసమ్మ బోనాల సంబరాలు

**-మైసమ్మతల్లి అశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**
**-టిపిసిసి సభ్యులు, బిఎన్‌కెఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి**



కట్టమైసమ్మకు బోనాలుతీసుకెళ్తున్న టిపిసిసిసభ్యులు చంద్రం, మహిళలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
కట్టమైసమ్మ తల్లి అశీస్సులు ప్రజలందరిపై ఉండాలని టిపిసిసి సభ్యులు, బిఎన్‌కెఆర్ఎస్ అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. జిల్లా కేంద్రంలోని కోమటి చెరువుకట్ట మైసమ్మకు ఆషాడమాస బోనాల సంబరాలలో భాగంగా ఆదివారం శాలివాహనసంఘం రాష్ట్ర అధ్యక్షులు, టిపిసిసి సభ్యులు, బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం కుటుంబ సమేతంగా మహిళలతో కలిసి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాలు బాగా కురిసి పంటలు పండి రైతులు సంతోషంగా ఉండాలన్నారు. ప్రతియేటా ఆషాడ మాసంలో తొలి బోనం శాలివాహన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి సమర్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం కులపెద్దలు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా సహకారశాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 29, ప్రభాతవార్త:**
జిల్లా సహకారశాఖ ఎన్నికలు శనివారం సంగారెడ్డిలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షురాలుగా నిర్మలరాజకుమారి, కార్యదర్శిగా శ్రీధర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమానికి టిజెఎసి చైర్మన్ జావీద్ అలీ, రాష్ట్ర సహకారసంఘాల అధ్యక్షులు శ్రీధర్‌గౌడ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కసిని శ్రీకాంత్ ఎన్నికల అధికారిగా వ్యవహారించారు. సంఘ సభ్యులుగా శివలింగప్రసాద్, పుష్పలత, జయలలిత, ఎం.నిర్మల నరసింహారెడ్డి, విజయ్, అరుణ్‌కుమార్, టి.నిర్మల, బి.స్వప్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఎస్ కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, టిఎన్జీవోస్ కేంద్రసంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్, హాష్మి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశం, యాదవ్‌రెడ్డి సహకారశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సహకార శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**-పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్**



పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌ని కలిసిన సహకారశాఖ సంఘంనాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 29, ప్రభాతవార్త:**
టిజెఎసి చైర్మన్ జావీద్ అలీ ఆధ్వర్యంలో సహకారశాఖ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఆదివారం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సంఘంనేతలు శాఖ ఉద్యోగుల సమస్యలు, వారికి ఎదురవుతున్న వేతన అసమానతలు, పదోన్నతులు, స్థాయీ నియామకాల సమస్యలు, అంశాలను వివరించారు. టిజెఎసి చైర్మన్ జావీద్ అలీ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాడతామని, సమస్యలు పరిష్కారమయ్యేలా చేస్తామని ఆయన అన్నారు. ఈసమావేశంలో సంగారెడ్డిజిల్లా శాఖ అధ్యక్షురాలు రాజకుమారి, కార్యదర్శి శ్రీధర్, అసోసియేట్ అధ్యక్షులు శివలింగప్రసాద్ తదితర సంఘనాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యటించిన ఉల్లాస్ బృందం



మల్కాపూర్‌లో పర్యటించిన బృందం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 29, ప్రభాతవార్త:**
జిల్లాలోని నిరక్షరాస్యమహిళలను అక్షరాస్యులుగాచేయడానికి నియమించిన ఉల్లాస్ రాష్ట్ర బృందం జిల్లాలో రెండు రోజులపాటు పర్యటించిందని జిల్లా ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి తెలిపారు.

## సొమ్మొకడిది సోకొకడిదా



విలేకర్లతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**సదాశివపేట, జూన్ 29, ప్రభాతవార్త:**
అభివృద్ధినిధులు మంజూరు చేయించింది బిఆర్ఎస్ అయితే కొబ్బరికాయలు కొట్టి గొప్పలు చెప్పుకునేది మీరా అని ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు.ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క వార్డుకు అయినా అభివృద్ధి నిధులు తెచ్చారా అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న చింత ప్రభాకర్ సహకారంతో సదాశివపేట మున్సిపాలిటీకి 25 కోట్ల రూపాయల అభివృద్ధి నిధులను మంజూరు చేయించారు. అందులో నుండి 25 వ వార్డుకు 45 లక్షల రూపాయలను కేటాయించగా అట్టి పనులను మేమే చేస్తున్నాము అన్నట్లుగా ఆ వార్డు మాజీ కౌన్సిలర్ భర్తతో సిడిసి చైర్మన్ రామిరెడ్డి పట్టణ కాంగ్రెస్ నాయకులు కలిసి కొబ్బరికాయలు కొట్టడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. కనీసం ప్రోటోకాల్ పాటించే మర్యాద కూడా వారికి తెలియదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పిల్లిగుండ్ల వీరేశం,ముంగిటి అశోక్, నవాబు రాచిరెడ్డి, తుమ్మలపల్లి రాజేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సిద్దిపేట అర్బన్, జూన్ 29, ప్రభాతవార్త:**
సిద్దిపేట పట్టణంలోని గాయత్రి విద్యాలయంలో 1999-2000 సంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 25యేండ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒక్కదగ్గర కలుసుకొని ఒకరినొకరు అప్యాయంగా ప్రేమతో పలకరించుకొని బాగోగులు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గురువులు పాల్గొన్నారు.

## సిద్దివినాయక ఆలయంలో సంతత ధార పూజలు

**-1 నుంచి 8వరకు నిరంతర అభిషేకాలు**



ఆలయంలో పూజలు అందుకుంటున్న స్వయంభూ సిద్ధివినాయకుడు

**న్యాల్‌కల్, జూన్ 29, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూ శ్రీ సిద్ధివినాయక ఆలయంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని జులై 1వ తారీఖు నుంచి 8వ తేదీ వరకు సంతత ధార అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మోహన్‌రావు జోషి తెలిపారు. ఆషాడ మాసంలో వారం రోజులు పాటు రౌండ్ ద క్లాక్‌గా ఆలయంలోఅభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితగా వస్తోంది. ఇందులో భాగంగా ఆలయంలో అర్చకులు మోహన్‌రావుజోషి, ప్రకాశ్, వినోద్, వెంకటేశ్వర మహారాజ్‌లు వేద మంత్రాలు వల్లిస్తూ ఆలయంలో నిర్విరామంగా అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వాతావరణ వైపరీత్యాల మూలంగా భక్తులు (ప్రజలు) ఆరోగ్య రుగ్మతలకు గురికాకుండా ఉండేందుకు, వర్షాలు సకాలంలో కురువాలని, ప్రజలుఅఖండ ఆయురారోఉగ్య ఐవ్వర్యాలతో ఉండాలని, లోక కళ్యాణార్థం ఆలయంలో సంతత ధార పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు మోహన్‌రావు జోషి పేర్కొన్నారు. వారం రోజులు పాటు సాగు అభిషేక పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని ప్రథమ పూజలందుకునే పార్వతి దేవి తనయుడుడు ఏకదంతుడి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు భక్తులకు సూచించారు.

## వర్షాలు కురవాలని గ్రామదేవతలకు జలాభిషేకం




గడితోటలో గ్రామదేవతలకు జలాభిషేకం చేస్తున్న మహిళలు

**చేర్యాల, జూన్ 29, ప్రభాతవార్త:**
వర్షాకాలం సీజన్ ప్రారంభమై సుమారు రెండునెలలు గడుస్తున్నా వర్షాలు కురవకపోవడంతో చిన్నారులు కప్పతల్లి ఆటలాడుతూ, రైతులు గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. ఆదివారం పట్టణంలోని పెద్దమ్మగడ్డలో వర్షాలుకురవాలని చిన్నారులు ఇంటింటాతిరుగుతూ కప్పతల్లి ఆటలాడగా, పట్టణ శివారు గడితోటలో మహిళలు గ్రామ దేవతలకు జలాభిషేకంచేసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ఆవరుణదేవుని వేడుకున్నారు. కార్యక్రమంలో గామ రైతులు పుల్లన్నగారి రాజు, యాట బిక్షపతి, పుల్లన్నగారి స్వామి, యాట బాలయ్య, యాట రమేష్, పిట్టల యాదయ్య, యాట అంజయ్య, యాట కనకయ్య మహిళలు పాల్గొన్నారు.

## గురువులకు సన్మానం





పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువులతో పూర్వ విద్యార్థులు

**సదాశివపేట, జూన్ 29, ప్రభాతవార్త:**
సదాశివపేట పట్టణంలో1978.79 పదవతరగతి పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనకార్యక్రమాన్ని గోనె శంకర్, బుచ్చప్ప, రవి, గడిల సురేష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చదువులు నేర్పిన గురువులు ప్రభాకర్ బోడగామ శ్రీశైలంలను ఆహ్వానించి జ్యోతి ప్రజల కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం గురువులను శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గురువులు మాట్లాడుతూ 46 సంవత్సరాల క్రితం చదువు నేర్పిన గురువులను సన్మానించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఎక్కడున్నా కుటుంబసభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆర్గనైజర్లు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పిలవగానే వచ్చిన స్నేహితులకు వారి సతీమణులకు ఆత్మీయ సమ్మేళన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తుల్జారాంసింగ్. విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రమణ, రమేష్, వెంకటేశ్వర్లు, రాహుల్, దేవదాస్, పెంటయ్య, టి.చంద్రశేఖర్, చంద్రసేనుడు, బిట్ల రాజు, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**పాపన్నపేట, జూన్ 29, ప్రభాతవార్త :**
25ఏళ్ల తరువాత ఒక చోట చదివిన విద్యార్థులు అందరు కలుసుకున్నారు. 1989-1990 లో పదవ తరగతి పూర్తి చేసుకున్న మిత్రులందరూ ఆదివారం కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో చదుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లోస్థిరపడి మిత్రులు ఆత్మీయ సమ్మేళనంతో ఒకేచోట చేరి ఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు విష్ణువర్ధన్ అంజయ్య, వినోద్, సంగమేశ్వర్, సుధాకర్‌రెడ్డి, నగేష్, అన్నపూర్ణ, పద్మ. సుమిత్ర, పాల్గొన్నారు.

## ఎంపిని పరామర్శించిన ఎమ్మెల్యే



ఎంపి రఘునందన్‌రావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, జూన్ 29, ప్రభాతవార్త:**
ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావును పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో ఎంపీ రఘునందన్ రావును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి కృపతో త్వరితగతిన కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్ అరాచకాలను అరికట్టాలి



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట అర్బన్, జూన్ 29,, ప్రభాతవార్త:**
నిరంతరం ప్రజలకు..ప్రభుత్వానికి వారధిగా నిలిచే మీడియాపై బిఆర్ఎస్ గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం.డి.షాబుద్దీన్,ఎన్ఎస్‌యుఐ నాయకుల గుడ్ల అనిల్‌లు మండి పడ్డారు. సిద్దిపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోగానే మతిభ్రమించిన పనులకు పాల్పడుతున్నారని తెలిపారు. మహాన్యూస్‌పై బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు.దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో పార్టీ నాయకులు సీతాబాలు, మెరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిని పరామర్శించిన జిల్లా బిజెపి అధ్యక్షులు



రఘునందన్‌రావును పరామర్శిస్తున్న బిజెపి జిల్లాఅధ్యక్షులు శంకర్‌ముదిరాజ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
హైదారాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్‌రావును జిల్లా బిజెపి అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజ్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎం.పి. రఘునందన్‌రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎంపి రఘునందన్‌రావు తర్వగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి రావాలని అకాక్షించారు. ఆయన వెంట పార్టీ నాయకులు తుంగ కనకయ్య, మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు జిగిరి అమర్, సుతారి కార్తీక్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## అమ్మదయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి


**-కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు వంశీధర్‌రావు**



బురుజుమైసమ్మ బోనాల ఉత్సవంలో పాల్గొన్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జూన్ 29, ప్రభాతవార్త:**
బురుజు మైసమ్మ అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆషాడ మాసంలో భాగంగా బురుజు మైసమ్మ గుడి వద్ద బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కల్వకుంట్ల వంశీధర్‌రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం బురుజు మైసమ్మ కమిటీ సభ్యులు కెవిఆర్ సేన సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల దీక్షకు అందరు సంఘీభావం తెలపాలి



ఉద్యమకారులను సన్మానిస్తున్న పలువురు నాయకులు

**చేర్యాల, జూన్ 29, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారులు అంబటి అంజయ్య,జహీరోద్దిన్ తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 30న (నేడు) రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా,మండలాల్లో టియుఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుత దీక్షలు చేపడుతున్న సందర్భంగా అన్ని పార్టీల నాయకులు,కార్యకర్తలు సంఘీభావం తెలపాలని వారు విజ్ఞప్తి చేశారు.ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,నిర్మాణానికి రూ.10లక్షల ఆర్థిక సహాయం,సంక్షేమ పథకాలలో 20శాతం రిజర్వేషన్లు కేటాయించాలన్నారు.అలాగే బస్‌పాస్,రైల్వేపాస్,రూ.25వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్

**అక్కన్నపేట, జూన్ 29, ప్రభాతవార్త:**
పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ అని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాంద్రాల దాము, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చీకట్ల కిష్టయ్యలు అన్నారు. ఆదివారం మండలంలోని గౌరవెల్లి గ్రామానికి చెందిన పలువురు గతంలో అనారోగ్యానికి గురై ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్సకు అయిన ఖర్చులను ముఖ్యమంత్రిసహాయనిధిని మంత్రిపొన్నంప్రభాకర్ సిఫారసుతో దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భైరగోని శ్రీనివాస్, కుంచల కనుకయ్య, నాయకులు సంపత్, శ్రీనివాస్, బిక్షపతి, బాలయ్య, వెంకటమల్లుతోపాటు పార్టీనాయకులు ఉన్నారు.